# NARAYANA
## ENGINEERING COLLEGE - GUDUR
Approved by AICTE & Affiliated to JNTU - ANANTHAPUR


03-03-2018
Date: 03-03-2018

### నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం

గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు పూర్వ విద్యార్థిని విద్యార్థుల సమావేశమును అలుమిని అసోసియేషన్ అఫ్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ గూడూరు (ఎ.ఎ.ఎన్.ఇ.సి.జి.) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో దాదాపు 100 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యి ఈ సమావేశాన్ని నిర్వహించుకున్నారని నారాయణ కళాశాల మేనేజింగ్ సెక్రటరీ శ్రీ వై. వినయ్ కుమార్ గారు తెలిపారు.

ఈ కార్యక్రమమం ఉదయం 10.00 నుండి సాయంత్రం 4.00 వరకు పూర్వ విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల తో పరస్పరం మంచి భవిష్యత్తుకు మరియు భవిష్యత్తులో ఏమార్గాన్ని ఎంచుకోవాలో పలు సలహాలు సూచనలు చర్చించుకున్నారు. అంతేకాకుండా తమ జూనియర్ల మెరుగైన భావిష్యత్తుకు తమ వంతు సహాయం తప్పక ఉంటుందని తెలిపారు. ఎ.ఎ.ఎన్.ఇ.సి.జి. యొక్క స్టార్స్ టు మేక్ స్టార్స్ అనే నినాదానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పాత జ్ఞాపకాలు నెమరువేసుకున్నామని హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యంగా చైతన్య అను ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చదివిన పూర్వ విద్యార్థి మాట్లాడుతూ తను ఇన్ఫోసిస్ సంస్థ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నానని మరియు అందులో ఉన్నటువంటి లోటుపాట్లను, అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. జగదీష్ అను సివిల్ ఇంజనీరింగ్ చదివిన పూర్వ విద్యార్థి తాను ఎన్.సి.సి అను మల్టీ నేషనల్ కంపెనీ లో సివిల్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాని తెలుపుతూ ఈ అవకాశమిచ్చిన కళాశాల మానేజ్మెంట్ కు మరియు తమ విజయములో కీలక పాత్రా పోషించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్.వి.ఎస్ పరమేశ్వరరావు గారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ బాధ్యతగా తమ జూనియర్లకు నైపుణ్యాలు, మెళకువలు సూచించారని మరియు పూర్వ విద్యార్థులు పలు సంస్థలలో మ్యానజేర్లగాను, మానవ వనరుల శాఖలలో ఉద్యోగాస్తులుగా ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమములో భాగంగా విభాగాధిపతి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Narayana Engineering College GUDUR.

PRINCIPAL
NARAYANA ENGINEERING COLLEGE
GUDUR-524 101, SPSR Nellore Dist.


DHURJATI NAGAR, GUDUR - 524 101, SPSR NELLORE DT., A.P.,
☎ : 08624 - 252611, 252612, Fax : 08624 - 221006, 251713 e-mail : narayanaecg@yahoo.co.in


Scanned by CamScanner